విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటీ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి

బీటెక్ ఫలితాల్లో ట్రినిటీ ప్రభంజనం

- జేఎన్టీయూ స్థాయిలో మొదటి స్థానం
- విద్యార్థులను అభినందించిన చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

పెద్దపల్లి కమాన్, మార్చి 28 : జేఎన్టీయూ (జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం) విడుదల చేసిన బీటెక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మొదటి సారి ర్యాంకులు సాధించి మరోసారి ట్రినిటీ ఖ్యాతిని ఇనుమడింపజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు రాథోడ్ సుప్రియ (9.7), దాడి నిఖిత (9.6), గుండా వరుణ (9.5), నామిని శివాని (9.5), చింత అశ్విత, భూమల లత, సమీరా సోనహోర (9.0), రోమైసా (9.2) ఎస్‌జీపీఏ సాధించినట్లు ఆయన వివరించారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేశ్, సురేశ్, పద్మిని, కొప్పుల శ్రీనివాస్, మహేందర్, కిషన్, రామ్మూర్తి, వెంకటస్వామి, అనిత, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, చందు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న కోరుకంటి చందర్

న్యాయవాదుల దీక్షకు మద్దతు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 28: హైదరాబాద్ చంపాపేటలో ఇజ్రాయెల్ న్యాయవాదిని హత్యచేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని, న్యాయవాది రక్షణ చట్టం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరహార దీక్షకు పలువురు మద్దతు తెలిపారు. శుక్రవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి సందర్శించి మద్దతు ప్రకటించారు. అలాగే సీపీఐ నాయకులు గౌతమ్ గోవర్ధన్, కనకరాజు సందర్శించి సంఘీభావం తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, మార్చి28: ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యలు, సలహాలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు దాసరి వేణు, జల్ద అరుణ శ్రీ వీసీలో పాల్గొన్నారు. వీసీలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలన్నారు. వీసీలో కలెక్టర్, అదనపు కలెక్టర్లతో పాటు పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు గంగయ్య, సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ప్రేమ వ్యవహారం

సాయికుమార్ (ఫైల్)

ఎలిగేడు, మార్చి28: స్నేహితుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటున్న పూరెళ్ల సాయికుమార్ (17)ను హత్యకు గురయ్యాడు. పుట్టిన రోజే తనకు చివరి రోజు అయింది. ప్రేమ వ్యవహారం ఈ దారుణ హత్యకు కారణమైంది. ఈ ఘటన గురువా రం రాత్రి ఎలిగేడు మండలం ముప్పిరితోటలో చేసుకుంది. సుల్తానాబాద్ సీఐ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి ముప్పిరితోటకు చెందిన పూరెళ్ల పరశురాములు-జ్యోత్స్న దంపతుల కుమారుడు సాయి కుమార్ (17) చదువు మానేసి ఖాళీగా ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయితో ప్రేమ వ్యవహారం సాగిస్తున్నాడు. ఈ విషయం తెలిసిన అమ్మాయి తండ్రి సదయ్య సాయి కుమార్‌ను హతమార్చేందుకు పన్నాగం పన్నాడు. గురువారం రాత్రి సాయి గ్రామ శివారులో స్నేహితులతో కలిసి బర్త్ డే వేడుకలు జరుపుకుంటుండగా అక్కడి చేరుకున్న అమ్మాయి తండ్రి సదయ్య ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేశాడు. దీంతో సాయి కుమార్ అక్కడికక్కడే మృతి చనిపోయాడు. సమాచారం అందుకున్న పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి పరశురాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ముప్పిరితోటలో విషాదం..

సాయికుమార్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .పుట్టినరోజు నాడే హత్యకు గురికావడం గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. సాయి కుమార్ సోదరి కొన్నేండ్ల కిందట డెంగీ మృతి చెందింది. పిల్లలిద్దరూ దూరం కావటంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

పరామర్శ..

ముప్పిరితోటలో పురేళ్ల సాయికుమార్ గౌడ్ మృతదేహానికి బీజేపీ నాయకుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎమ్మెల్యే కుటుంబానికి భూకంప తాకిడి

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 28: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కుటుంబానికి బ్యాంకాక్‌లో భూకంప తాకిడి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలీ ఠాకూర్, కూతురు, చిన్న కొడుకుడు, అల్లుడు బ్యాంకాక్‌కు వెళ్లారు. అక్కడి ఓ హోటల్‌లోని 35వ అంతస్తులో బస చేశారు. శుక్రవారం మధ్యాహ్నం అక్కడ భారీ భూకంపం సంభవించింది. భవనాలు కుప్పకూలిపోయాయి. వీరు ఉన్న హోటల్ భవనానికి పాక్షికంగా భూకంప తాకిడి జరిగింది. దీంతో ఎమ్మెల్యే కుటుంబానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. దీంతో వారు బ్యాంకాక్ నుంచి ఇండియాకు తిరుగు ప్రయాణం అయ్యారు.

వకీల్‌పల్లి గని తనిఖీ

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 28: ఆర్జీ-2 పరిధి వకీల్‌పల్లి గనిని మైనింగ్ డీడీఎంఎస్ బానోతు వెంకన్న శుక్రవారం తనిఖీ చేశారు. ఈమేరకు ప్రాజెక్టు కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలించారు. ఆయన వెంట గని అధికారి నెహ్రూ, రక్షణ అధికారి సంతోష్‌కుమార్, మేనేజర్ రవికిరణ్, సర్వేయర్ రహమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-1లో జీఎం సమావేశం

గోదావరిఖని, మార్చి 28: ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో శుక్రవారం సింగరేణి గుర్తింపు సంఘం, వివిధ భాగాల అధికారులతో జీఎం లలిత్‌కుమార్ ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. గత నెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. ఇక్కడ ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచీ సెక్రటరీ ఆరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్ డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు డీవీ రావు, చంద్రశేఖర్, రమేశ్, కిరణ్ రాజ్‌కుమార్, జితేందర్‌సింగ్, వరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, హన్మంతరావు, నాయకులు మహేశ వెంకటరెడ్డి, మల్లికార్జున్, అశోక్, రాజు ఉన్నారు.

బియ్యం పట్టివేత

మంథని రూరల్, మార్చి 28: బట్టుపల్లి గ్రామ శివారులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు పోలీస్, సివిల్ సప్లై శాఖ అధికారులు బట్టుపల్లి గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తుండగా టీఎస్ 11 యూసీ 0965 అనే నెంబర్ గల ట్రాలీ ఆటోలో 23 ప్లాస్టిక్ సంచుల్లో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయన్నారు. ఈ బియ్యంపై డ్రైవర్ నర్సయ్యను ప్రశ్నించగా తన యజమాని అడవిసోమన్‌పల్లికి చెందిన వేముల మహేష్‌వి చెప్పారు. పట్టుకున్న బియ్యం, వాహనాన్ని సీజ్ చేయడంతో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తులు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రేపటి నుంచి ఓదెల మల్లన్న జాతర

ఓదెల, మార్చి 28: తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రాల్లో ఒక్కటైన ఓదెల మల్లికార్జున స్వామి జాతర ఉగాది నుంచి ప్రారంభం కానున్నది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా మల్లికార్జునస్వామి విరాజిల్లుతోంది. ఈ జాతర ఉగాది పర్వదినాన ప్రారంభమై జూలైలో రెండో ఆదివారం జరిగే పెద్దపట్నం, బ్రహ్మోత్సవాలతో ముగుస్తుంది. అన్ని దేవాలయాల్లో జాతరలు ఉగాది పర్వదినంతో ముగిస్తే, ఇక్కడ మాత్రం ఉగాదితో ఆరంభమవుతుంది. ఈ ఆలయాన్ని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు నమ్ముతారు. ఈ ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుంచే కాక మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు వస్తుంటారు.

నిధులు కేటాయించాని సీఎంకు వినతి

గోదావరిఖని, మార్చి 28: రామగుండం ప్రజల చిరకాల కోరిక పవర్ ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని, జనగామ శివాలయ అభివృద్ధికి రూ. 6కోట్ల మంజూరు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రాలు అందజేశారు.

మట్టి తరలింపుపై అధికారుల కొరడా

పెద్దపల్లి రూరల్, మార్చి 28: కొత్తపల్లి చెరువు మట్టిని గ్రామ సమీపంలో నిల్వ చేసి అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలపై భూగర్భ గనుల శాఖ, మండల రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన జరిపి కొరడా ఝుళిపించారు. గ్రామ సమీపంలో అనుమతులకు మించి నిల్వలు చేసి అక్రమంగా తరలిస్తున్నారని గుర్తించిన అధికారులు అక్కడ ఉన్న ప్రొక్లైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రొక్లైయిన్‌ను జీపీకి అప్పగించినట్లు జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. సర్వేయర్ వీరభద్రారావు, ఆర్ఐ వెంకట రాజిరెడ్డి పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాల తనిఖీ

పెద్దపల్లి, మార్చి28: జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు పకడ్బందీగా తనిఖీ చేస్తున్నారని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శుక్రవారం పీసీ అండ్ పీఎన్‌డీటీ అడ్వైయిజరీ సమావేశం నిర్వహించారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని తెలిపారు. జిల్లాలో 31 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి నిబంధనలు పాటించని ఓ స్కానింగ్ సెంటర్ సీజ్ చేశామని పేర్కొన్నారు. 15 కేంద్రాలకు నోటీసులు జారీ చేశామని వెల్లడించారు. సమావేశంలో డీసీహెచ్‌వో కే శ్రీధర్, పోగ్రాం ఆఫీసర్ వీ వాణిశ్రీ, వైద్యులు రవీందర్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు కావేటి రాజగోపాల్, సరస్వతి, పాల్గొన్నారు.

ముగిసిన చిరుతల రామాయణం

పెద్దపల్లి రూరల్, మార్చి 28: హన్మంతునిపేటలో ఐదు రోజులుగా కొనసాగుతున్న చిరుతల రామాయణం శుక్రవారం శ్రీ సీతారాముల పట్టాభిషేకం ఘట్టంతో ముగిసింది. ఈ సందర్భంగా రామాయణం పంతులు తాళ్లపల్లి రాజేశంగౌడ్, నిర్వహణ కమిటీ బాధ్యుడు భయ్య కొమురయ్య యాదవ్ పర్యవేక్షణలో గ్రామానికి చెందిన కళాకారులు రామాయాణంలోని పాత్రలు వేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, గ్రామప్రముఖులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో అలరించిన ఆవిష్కార్

అంతర్గాం, మార్చి 28: లింగాపూర్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఆవిష్కార్-2025 వేడుకలు అలరించాయి. తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. వివిధ పోటీలలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ సదానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టోకెన్ సమ్మె విజయవంతం చేయాలి

గోదావరిఖని, మార్చి 28: మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో కార్మికులు ఒక రోజు టోకెన్ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీతో పాటు అన్ని కార్మిక సంఘాలు కలిసి యా జమాన్యానికి సమ్మె నోటీసు త్వరలో అందజేయనున్నట్లు తెలి పారు. ఇక్కడ యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం, ఉపాధ్యాక్షులు మాదన మహేశ్, నాయకులు రంగు శ్రీను, వెంకట్‌రెడ్డి, సతీశ్‌బాబు, సాయన్న, సయ్యద్ సోహెల్, ప్రభుదాస్, నాయిన శంకర్, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటస్వామి ఉన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్ పరిశీలన

ముత్తారం, మార్చి 28: జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు మైదంబండ, కేశనపల్లి, హరిపురం, లక్కారం, సర్వారం గ్రామాల్లోని కెనాల్ కాలువలను శుక్రవారం పరిశీలించారు. ఎస్సారెస్పీ కాలువ పూర్తిగా మట్టి, పిచ్చిమొక్కలతో నిండి కొన్ని చోట్ల కూలిపోయిందని ఈఈ బలరామయ్య తెలిపారు. మరమ్మతు చేయించి రైతులకు నీరందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఈ రాజేంద్రనాథ్, ఏఈ ప్రసన్న, నితిశ్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పరిశీలన

జ్యోతినగర్, మార్చి 28: ఎన్టీపీసీలోని భీమునిపట్నం ఏరియాలో తాగునీటి సరఫరాను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ శుక్రవారం పరిశీలించారు. మూడు రోజులుగా ప్రతిరోజు నీటి సరఫరాపై ఇంటి యాజమానిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డీఈ షాబాజ్, ఏఈ తేజస్విని, తదితరులు ఉన్నారు.

హిందీ భాష అమలుపై సమీక్ష

జ్యోతినగర్, మార్చి 28: హిందీ రాజభాష అమలుపై శుక్రవారం ఎన్టీపీసీ పరిపాలన భవన్‌లో శుక్రవారం హిందీ త్రైమాసిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్టీపీసీ యాజమాన్యం హిందీ అమలుపై సమీక్షించింది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనను సమీక్షించారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత, దక్షిణ ప్రాంత మానవ వనరుల ప్రాంతీయ హెచ్ఓడీ ఎస్ఎన్ పాణిగ్రాహి కమిటీకి పలు సూచనలు చేశారు. న్యూఢిల్లీ నుంచి హెచ్ఓడీ అతర్‌సింగ్ గౌతమ్ కమిటీ సభ్యులకు ఆన్‌లైన్‌లో అవగాహన కల్పించారు. అనంతరం వాల్ మ్యాగ్జన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎంలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ అధికారులకు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 28: సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో పనిచేసిన పలువురు పోలీస్ అధికారులు ఉద్యోగ విరమణ పొందగా, వానిపి రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శుక్రవారం సన్మానించారు. ఈ మేరకు కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరింటెండెంట్లు మనోజ్‌కుమార్, సంధ్య, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE

★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565

VEHICLE FOR SALE

★MARUTHI SWIFT vxi, bs6, Model: 2021, Vehicle No: TS23E5259, Contact: INDUSIND Bank. Cell: 87905 45692.
NTK-000

CHANGE OF NAME

Vengali Sravanthi W/o. Javvaji Venkatesh S/o. Vengali Ramulu, Mother Name Vengali Latha, H.No. 4-70, Nimmapalli, Konaraopet (Old Name) My Surname & Address Changed to **Javvaji Sravanthi W/o. Javvaji Venkatesh Goud,** H.No. 7-39/4, V/o. Satrajupalle, Vemulawada Mandal Rajanna Sircilla Dist.T.S. (New Name)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

పెద్దపల్లి రూరల్, మార్చి 28: అప్పన్నపేట సింగిల్ విండె కార్యాలయం ఆవరణలో శుక్రవారం ప్రాథమిక సహకార సంఘం సర్వ సభ్య సమావేశం చైర్మన్ చింతపండు సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. మెజార్టీ సభ్యుల అభిప్రాయాల మేరకు తీర్మానాలు చేసి ఆమోదించారు. కాసులపల్లికి చెందిన ఉత్తమ రైతు ఇటీవల జాతీయ స్థాయిలో అవార్డు పొందిన ఎర్రం మల్లారెడ్డిని సన్మానించారు. పలువురు రైతులకు రూ.లక్ష ప్రమాద బీమా పత్రాలు, దీర్ఘ కాలిక రుణాల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో సీఈవో గడ్డి తిరుపతి, ఏఈవో పూర్ణచందర్, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

పెద్దపల్లి, మార్చి28: ఇఫ్తార్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్, డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వేర్వేరుగా ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. మనోహర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి ముస్లింలకు ఖర్జురా పండ్లు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో పెద్ద మజీద్ ఇమామ్ మౌలానా అజీ మొద్దీన్, మాజీ ఏసీపీ హబీబ్ ఖాన్, హమీద్, ఆరీఫ్, జావేద్, మసూద్ బేగ్, బండారి శ్రీనివాస్, ఉప్పు రాజ్ కుమార్, మొబిన్, వెన్నం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి మార్చి 28 : సెంటినరీ కాలనీలోని మజీద్ ఏ కౌసర్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌కు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరయ్యారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మౌలిక వసతులు కల్పించాలి

పెద్దపల్లి టౌన్, మార్చి28: తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయంలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. మున్సిపల్ పరిధిలోని 15,16 వార్డు, చందపల్లిలోని డబుల బెడ్రూం ఇండ్లను శుక్రవారం పరిశీలించారు. ఇక్కడ ఏఈ సతీశ్, సిబ్బంది ఉన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి

పెద్దపల్లి, మార్చి28: వక్ఫ్ సవరణ బిల్లులు కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శుక్రవారం పెద్దపల్లి ఫారాన్ మసీద్ వద్ద శుక్రవారం జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజపు హక్కులను హరిస్తుందని ఆరోపించారు.ముస్లింల సామాజిక, ఆర్థిక సంక్షేమానికి వక్ఫ్ సంస్థలు కీలకమని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లును ప్రభుత్వం వెనక్కు తీసుకునే వరకు శాంతియుత నిరసనలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు ఖాలీద్ సయీద్, తబ్రేజ్ ఖాన్, ఎంఎహెచ్ జావీద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు

ధర్మారం,మార్చి28: మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ ఎండీ వకీల్ తెలిపారు. మండల కేంద్రంలో వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా శుక్రవారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

జ్యోతినగర్(రామగుండం), మార్చి 28: రామగుండం నగర పాలక సంస్థ పరిధి రామగుండంలోని 22వ డివిజన్‌లో నిలిచిన పోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని డివిజన్ మాజీ కార్పొరేటర్ కౌశికలత శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జి, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్‌లోని డ్రైనేజీని పునర్నిణం చేపట్టాలని, డివిజన్‌లోని రాంనగర్, మహబూబ్ బస్తి, ఇందిరా నగర్, అయోధ్యనగర్, భీమయ్యకాలనీలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంను త్వరగా చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

రైతు సంఘాల నాయకులపై కేసులు ఎత్తివేయాలి

ధర్నా చేస్తున్న రైతు సంఘాల నాయకులు

పెద్దపల్లి టౌన్, మార్చి28: పంజాబ్‌లో రైతు సంఘాలపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన కేసులు తక్షణమే త్తివేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వామ పక్ష రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకుడు ముడి మడుగుల మల్లయ్య మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు అనూకులంగా ఉన్న చట్టాలను రద్దు చేయాలని కోరారు. గోడౌన్‌లు, మార్కెట్‌లు ప్రైయివేట్ సంస్థలకు అప్పగించాలని కేంద్రప్రభుత్వం యోచిస్తుందని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, వ్యవసాయ పరిశోధన కళాశాల సంఖ్యను పెంచాలని, కల్తీ విత్తనాలు, పురుగు మందుల సంస్థలపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వామ పక్ష రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ నాయకలు గుమ్మడి వెంకన్న, వెల్తురు సదానందం, కే. విశ్వనాథ్, గుమ్మడి కొమురయ్య, కోల్లూరి మల్లేశ్, జూపాక శ్రీనివాస్, తాండ్ర సదానందం, రత్నకుమార్, గొల్లపల్లి చంద్రయ్య, రామన్న, మల్లన్న, రాయమల్లు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత

ధర్మారం,మార్చి28: మండలంలోని పలు బాధిత కుటుంబాలకు ట్రాన్స్‌కో ఏడీఈ విజయ్ గోపాల్ సింగ్ ఎక్స్‌గ్రేషియా చెక్కులను శుక్రవారం అందజేశారు. పత్తిపాకకు చెందిన రైతు దయ్యాల రాయమల్లు గత ఏడాది సెప్టెంబర్19న గ్రామ శివారులో పంట చేనువద్ద జేఐ వైర్ తాకి విద్యుద్ఘాతంతో మరణించాడు.దీంతో మృతుడికి పరిహారంగా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఎన్‌పీడీసీఎల్ ద్వారా మంజూరైంది. ఆ చెక్కును మృతుడి భార్య పెద్ద లక్ష్మీకి అందజేశారు.చింతలపల్లి శివారులో రైతు బుర్ర ప్రకాశ్‌కు చెందిన ఆవు గత ఏడాది డిసెంబర్14